# దేవతల గుట్టపై ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే



హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బడంగ్‌పేట్, ఏప్రిల్ 12: దేవతల గుట్టలో హనుమాన్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ దేవతాల గుట్టలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా జెండా ఊపి హనుమాన్ శోభాయాత్రను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, రాష్ట్ర సమృద్ధి కోసం హనుమంతుడిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. కొంతమంది దేవుని పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మతం పేరుతో, కులం పేరుతో రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. భగవంతుని దగ్గర ఎలాంటి రాజకీయాలు చేయకూడదని ఆమె అన్నారు. హనుమాన్ శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు కళ్లెం నిరంజన్ రెడ్డి, పొంగేటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్, మాధవరెడ్డి తదితరులు ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్ర కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దంపతులు

మన్సూరాబాద్, ఏప్రిల్ 12: మన్సూరాబాద్ లో హనుమాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంఈ రెడ్డి గార్డెన్ నుంచి శోభాయాత్ర ప్రారంభమై మన్సూరాబాద్ చౌరస్తాలోని హనుమాన్ దేవాలయం వరకు కొనసాగింది. ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి దంపతులు కార్యక్రమానికి హాజరై శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధ్యాత్మికమైన కార్యక్రమాల ద్వారా ప్రశాంతమైన వాతావరణంలో పాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జెక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్ టంగుటూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి పూజలు



త్రినేత్రాంజనేయ దేవస్థానంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న

వనస్థలిపురం, ఏప్రిల్ 12 : హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హనుమాన్ ఆలయాల్లో పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాహెబ్‌నగర్‌లోని త్రినేత్ర ఆంజనేయస్వామి దేవస్థానంలో ఉదయం నుంచి భక్తుల కోలాహలం నెలకొన్నది. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు. బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నలు వేర్వేరుగా హాజరై పూజలు నిర్వహించారు. హస్తినాపురం డివిజన్ భూపేష్‌గుప్తా నగర్ కాలనీలోని బాలాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త నారగోని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి.

## ఉప్పరిగూడలో హనుమాన్ శోభాయాత్ర



శోభాయాత్రలో దేవతామూర్తుల వేషధారణలో చిన్నారులు

సైదాబాద్, ఏప్రిల్ 12: పాతబస్తీలోని కుర్మగూడ డివిజన్ పరిధిలోని చావుని ఉప్పరిగూడ శ్రీరామ మందిరంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీరామ భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్వామి వారి ప్రత్యేక ఊరేగింపు భజన కార్యక్రమాలు అత్యంత ఆధ్యాత్మికంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు దేవతామూర్తుల వేషధారణలు ధరించి పాల్గొన్నారు. స్థానికంగా జరిగిన ఈ ఊరేగింపు తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంపత్ యాదవ్, రాజు యాదవ్, నిరంజన్ యాదవ్, పెరిక శ్రీనివాస్, ధన్ రాజు యాదవ్, రాహుల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం: ఇన్‌స్పెక్టర్ నరేష్



చలివేంద్రాన్ని ప్రారంభించిన ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్

మలక్ పేట, ఏప్రిల్ 12: వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని మలక్ పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్ అన్నారు. మూసారాంబాగ్‌లోని ఆండాళ్ నిలయం బస్టాప్ వద్ద రిందా రూపాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో పాదచారులు, ప్రయాణికులు తాగునీటి కోసం అల్లాడుతారని, అలాంటి వారికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ఆండాళ్ నిలయం ఆధ్వర్యంలో 17 సంవత్సరాలుగా చలివేంద్రం ఏర్పాటు చేస్తూ ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంజీవరెడ్డి, ఆండాళ్ నిలయం నిర్వాహకురాలు రూపా దేవి తదితరులు పాల్గొన్నారు.



ఐఎస్ సదన్ డివిజన్‌లోని హనుమాన్ ఆలయంలో పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యాకత్‌పుర నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి తదితరులు
మలక్‌పేట, ఏప్రిల్ 12

## 'అవినీతిపై పోరాటం చేయాలి'

బడంగ్ పేట్, ఏప్రిల్ 12 :మహేశ్వరం మండల పరిధిలోని అవేర్ గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీశైలం జాతీయ రహదారిలోని అవేర్ కార్యాలయంలో కరప్షన్, జ్యూడిషనరీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, బెలయ్యా నాయక్, అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల వారికి ఆవేరు సంస్థ ఎంతో చేయూతనిచ్చిందన్నారు. గడిచిన 50 సంవత్సరాలలో అనేక సేవా కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. దరిద్రరేఖ నుంచి బయటకు తీసుకురావడానికి అనేక సంక్షేమ ఫలాలను అందించడం జరిగిందన్నారు. ఆవేర్ సంస్థ ఖమ్మం నుంచి అదిలాబాద్ వరకు ఎన్నో కార్యక్రమాలు చేయడం జరుగుతోందన్నారు. అవినీతి వల్ల సమాజం భ్రష్టు పట్టిపోతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతిపై యువతకు మార్గదర్శకం చేయాలన్నారు. మాధవన్ నిస్వార్థ ప్రజా సేవకుడన్నారు. మరొకసారి అవినీతిపై పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాజవర్ధన్ రెడ్డి, వరుణ్, వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రామ నామ స్మరణలతో మార్మోగిన ఆలయాలు



మారుతి మందిర్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఆలయ ఈవో రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు



వెంకటాద్రి థియేటర్ వద్ద తెలంగాణ స్ట్రీట్ వెండర్స్ అండ్ హాకర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో..



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ రావు, అమర్నాథ్ గౌడ్, తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 12: ముసరాంబాగ్, పాత మలక్ పేట డివిజన్లలో హనుమాన్ జయంతిని రామ, హనుమాన్ భక్త సమాజం, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు హనుమాన్, రామాలయాలకు బారులు తీరడంతో ఆలయాల్లో సందడి నెలకొంది. దిల్‌సుఖ్‌నగర్ మారుతి మందిర్ లో ఈవో రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు చిట్టెంపల్లి కిరణ్ కుమార్, బొట్టు శ్రీనివాస్, చంద్రయ్య, నరేందర్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు గోవర్ధన్, బద్దం సురేందర్ రెడ్డి, హెచ్ఆర్ ప్రవీణ్ బుజ్జి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### గడ్డి అన్నారంలో

గడ్డి అన్నారంలోని భక్త హనుమాన్ దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే ఆలయానికి భక్తులు బారులు తీరడంతో ఆలయం భక్తుల సందడితో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గొట్టిపర్తి సుదర్శన్ గౌడ్, వేణుగోపాల్, గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### సలీం నగర్ గణపతి దేవాలయంలో

సలీం నగర్ గణపతి దేవాలయం ప్రాంగణంలోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని చండీ హోమం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తుల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీపురం కృష్ణారెడ్డి, సభ్యులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### పాత మలక్‌పేట డివిజన్ లో


పాత మలక్ పేట డివిజన్లోని హనుమాన్ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బాబు సుదర్శన్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులకు మజ్జిగ, సిరా ప్రసాదం, పులిహోర పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయం వద్ద నుంచి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు, బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాబు సుదర్శన్, రామాలయం చైర్మన్ అమర్నాథ్ గౌడ్, నరసింహారావు, చుక్క కృష్ణ, ఏ.వెంకటేష్, నరేందర్, యాదగిరి ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### స్ట్రీట్ వెండర్స్, హాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో

తెలంగాణ స్ట్రీట్ వెండర్స్ అండ్ హాకర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో దిల్ సుఖ్ నగర్లో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దిల్ సుఖ్‌నగర్ లోని వెంకటాద్రి థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ వెండర్స్ అండ్ హాకర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సిరిసాల వెంకట మోహన్, గండి కృష్ణ యాదవ్, జగన్ యాదవ్, సన్నీ యాదవ్, శేఖర్, సూరి, ఐలేష్‌యాదవ్, శివరాజ్, జగదీష్, బసవరాజ్, సత్తి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 'బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్‌తో సైబర్ నేరాల బారిన పడే అవకాశం లేదు'

మన్సూరాబాద్, ఏప్రిల్ 12: ఇంటర్నెట్ సర్వీస్ లను వాడుతున్న బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు సైబర్ నేరాల బారిన పడే అవకాశం లేదని బీఎస్ఎన్ఎల్ డీజీఎం ఈ. దినేష్ తెలిపారు. వనస్థలిపురం, ఆటోనగర్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ప్రాంగణంలో శనివారం బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సర్వీస్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూలై లోపు పూర్తిస్థాయిలో 4జి సేవలు వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని.. మరో ఐదు నెలల్లో 5జి సేవలు ప్రారంభమవుతాయని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ సర్వీస్ క్యాంప్ ద్వారా వినియోగదారులు ఎదుర్కొంటున్న సెల్ టవర్స్ సమస్యలు, ఇతర ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు పి. శ్రీనివాస్ రెడ్డి, రవి కిషోర్, రాములు, ఎంటీ రాంజీ, తదితరులు పాల్గొన్నారు.



ఆటోనగర్‌లో వినియోగదారుల సమస్యలను తెలుసుకుంటున్న డీజీఎం ఈ దినేష్

## ఆలయాల్లో ఘనంగా హనుమాన్ జయంతి

సైదాబాద్, ఏప్రిల్ 12 : హనుమాన్ జయంతి పురస్కరించుకొని శనివారం మలక్ పేట నియోజకవర్గంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు. మలక్ పేట హరిహర క్షేత్రంలో, బి బ్లాక్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హరిహర క్షేత్రం ఆలయ ట్రస్ట్ చైర్మన్ సూగూరు రమేష్, ఆలయ ఈవో శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు. భక్తులకు, పాదచారులకు సైదాబాద్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, గ్రేటర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోరుడు భూమేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ సైదాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షులు కావేటి ధర్మరాజు, శ్రీనాథ్, చింటూ, రాహుల్, దీరజ్, మణిదీప్, మనీష్, పాల్గొన్నారు.

మన్సూరాబాద్, ఏప్రిల్ 12: హనుమాన్ జయంతి సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్, నాగోల్ డివిజన్ పరిధిలోని అభయాంజనేయ స్వామి దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే ఆలయాలకు తరలి వచ్చి ఆంజనేయస్వామి దర్శనం చేసుకున్నారు. ఆదిత్య నగర్ కాలనీలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం, సహారా స్టేట్స్ కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, సరస్వతి నగర్, సౌత్ ఎండ్ పార్క్ కాలనీ, మల్లికార్జున నగర్ నార్త్ కాలనీ తదితర కాలనీలలో ఆలయాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. కార్యక్రమంలో ఆదిత్య నగర్ ఆలయ కమిటీ ట్రస్ట్ చైర్మన్ టి.మోహన్ రెడ్డి, చైర్‌పర్సన్ సంతోషి కుమారి, సభ్యులు రవికుమార్, గుప్త, నాగరాజు, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



ఆదిత్య నగర్ కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

చంపాపేట, ఏప్రిల్ 12: హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్, బీజేపీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంపాపేట డివిజన్ పరిధి కర్మన్ ఘాట్ లోని ధ్యానాంజనేయ స్వామి కి వారు ప్రత్యేక పూజలు చేసి ఘనంగా హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శిదానంద ఆశ్రమం, భువనేశ్వరి పీఠం పీఠాధిపతి కమలానంద భారతి స్వామీజీ హాజరై హనుమాన్ కాషాయ జెండాను ఊపి శోభాయాత్ర బైకు ర్యాలీని ప్రారంభించారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన అలవాటు చేసుకోవాలి

హైకోర్టు జడ్జి అభిషేక్ రెడ్డి



లేమూరులో జరిగిన దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో జల నారాయణను ప్రారంభిస్తున్న అభిషేక్ రెడ్డి, ప్రముఖులు

కందుకూరు ,ఏప్రిల్ 12 .ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవాటు చేసుకోవాలని హైకోర్టు జడ్జి అభిషేక్ రెడ్డి తెలిపారు.మండల పరిధిలోని లేమూరు గ్రామంలో స్వయంభు , శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మన్యం బావి ప్రథమ వార్షికోత్సవంలో జల నారాయణను ప్రారంభించిన అనంతరం పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. నిర్వాహకులు ధ్వజస్తంభం ఏర్పాటుతో పాటు వివిధ రకాల పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరారు .భగవంతుని కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. భగవంతుడు దృష్టిలో అందరూ సమానమేనని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల ను ఏర్పాటు చేసుకోవడం శుభసూచకమని చెప్పారు. కార్యక్రమంలో అవిశ్రాంత హైకోర్టు జడ్జి నాగార్జున రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా జడ్జి సాయి కళ్యాణ్ చక్రవర్తి ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువ మహిళా నాయకురాలు పాల్వాయి స్రవంతి , ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ నర్సింగ్ రావు, దేవాలయ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ గూడూరు కొండారెడ్డి, వైస్ చైర్మన్ రాం ప్రతాపరెడ్డి, గజాడి మల్లేష్ ,ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ఐలయ్య, గుల్వి జైపాల్ , కోశాధికారి రాఘవేందర్, సలహాదారులు భూపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఢిల్లీ గణేష్‌ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ మూల హనుమంత్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, పెద్ద ఎత్తున ప్రజలు, నాయకులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆర్కే పురం, ఏప్రిల్ 12 : సీఎం సహాయనిధి పేద ప్రజల పాలిట వరంలా మారిందని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. జిల్లెలగూడ కు చెందిన సున్నాలా కేశవులు అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. అందుకు పెద్ద మొత్తంలో ఖర్చు అయింది. ఈ విషయంలో బీఆర్ఎస్ నాయకులను సంప్రదించగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 37,500 చెక్ ను శనివారం సున్నాలా కేశవులు కు అరవింద్ శర్మ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.